తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- రాజాపూర్



రాజపూర్ మండలంలోని ఇదిగానపల్లి గ్రామ పేద ప్రజల దాహార్తిని తీర్చిన జననాయకుడు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి. ఆదివారం మా ఇదిగానిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే స్వంత నిధులతో పేద ప్రజలకు ఈ వేసవిలో తాగు నిరుకోసం బోర్ వేయించారు.నీళ్ల పుష్కలంగా రావడంతో గ్రామస్తులు చాలా సంతోషించారు. మా ఇదిగానిపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ , గ్రామ ప్రజలందరు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

సోమవారం | మార్చి 11, 2024 | www.navatelangana.com

నేడు పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష

నవతెలంగాణ - రాజాపూర్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జేజేఆర్ గార్డెన్స్, మహబూబ్‌నగర్ నందు పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ అన్నారు. ఈ సమావేశం అనంతరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్ కుమా ర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకి ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి,జిల్లాకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు అందరూ హాజరవుతారు. కనుక జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల, మండల,మున్సిపాలిటీ కి చెందిన నాయకులు, యూత్ వింగ్ నాయకులు ,కార్యకర్తలు విధిగా హాజరవ్వాల్సిందిగా యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేశ్ కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- రాష్ట్ర ఎక్సైజ్ , సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ- వీపనగండ్ల

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ , సాంస్కృతిక పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో లోని మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలల్లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి కార్యకర్తలు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి మండల రైతులకు సాగునీటి సమస్య పరిష్కారం కోసం గతంలో సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్ కు నిధులు కేటాయించడం జరిగిందని , గత పాలకుల నిర్లక్ష్యం వలన కాలువ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో నాలుగు అమలు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల, మహా లక్ష్మీ పథకం అర్హులైన పేదలందరికీ మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో అనర్హులకు ఎంపిక చేసి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకా లు నిజమైన పేదలకు మంజూరు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అద్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు, రఘునాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామన్ గౌడ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాపాడాలి

- తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న



నవతెలంగాణ - హన్వాడ

మహిళల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి వారి హక్కులను కాపాడాలని తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్స్ కాటికాపర్లు ఎరుకల సంఘం అనుబంధంగా మహిళా కూలీలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచమంతటా జరుపుకుంటున్నా అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మా హక్కుల సాధన కోసం ఆర్థిక సామాజిక సమానత్వం కోసం మహిళలంతా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. సమాజంలో ఆడపిల్లలు పుడితే అరిష్టమని ఎంతోమంది నమ్ముతున్నారని ఆడపిల్లలు పుట్టినప్పుడు చంపేస్తున్నారన్నారు. పురుషాధిక సమాజాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందనిన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. భ్రూణ హత్యలు బాల్యవివాహాలు వరకట్న వేధింపులు గృహహింస అక్రమ రవాణా ఇప్పటికీ హత్యలు ఆగలేవన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డిస్వాతి బాలకృష్ణయ్య, వెంకటయ్య ,అంజమ్మ ,లక్ష్మమ్మ పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ..

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి
- తెలంగాణ సాహిత్య సంస్థ సేవలు అభినందనీయం
- ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి
- ఘనంగా తెలంగాణ మహిళా సాహిత్య సంస్థ వార్షికోత్సవం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమాజంలో -మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు దూసుకెళుతున్నారని జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ భవన్లో ఆదివారం తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ 4వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో కవులు, కళాకారులకు కొదువలేదన్నారు. మహిళలు రచనలు, కవిత్వంలో రాణిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి, ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. కవి సమ్మేళనాలతోపాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుండడం సంతోషంగా ఉందన్నారు.వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి మాట్లాడుతూ అసలైన సాహిత్యవేత్తకు మూడు ప్రత్యేక లక్షణాలుంటాయన్నారు.చివరగా సాహిత్యవేత్త తన రంగంలో ప్రయోగాలు చేయాలన్నారు. అనంతరం కవి సమ్మేళనం, చిన్నారులు, మహిళల నృత్య ప్రదర్శనలు అలరించాయి. సత్యవతి (సాహిత్యరంగం), లలితా కృష్ణ (సంగీత సాహిత్య రంగం), వెంకటలక్ష్మి (సామాజిక సేవా రంగం), మందడపు ప్రతిమ (వ్యాపార రంగం), సీనియర్ ఉపాధ్యాయురాలు విద్యావతికి మహిళా శక్తి పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ, చుక్కాయపల్లి శ్రీదేవి, డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి, జ్ఞానప్రసూన కర్మ, ఎం.రాజ్ గోపాల్, కవులు వల్లభాపురం జనార్దన్, ఖాజామైనద్దీన్, రావూరి కృష్ణకుమార్, మేకల అనురాధ, యాదయ్య మహేష్, బస్వరాజప్ప, చెన్నయ్య, నందిగామ కిషోర్ పాల్గొన్నారు.

పౌరసరఫరాలో చీకటి రాజ్యం

- డీలర్లు ఇష్టారాజ్యంగా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న వైనం
- తంబు పెట్టించుకుని డబ్బులు చేతికి ఇస్తున్నారు
- కాంట్రాక్టర్లు అధికారులకు కనుసైగలో పక్కదారి ..
- దాడులు చేస్తే జరుగుతున్న వాస్తవాలు బయటికి వచ్చే అవకాశం



నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పౌరసరఫరాల శాఖలో అవినీతి అక్రమాలకు జోరుగా సాగుతున్నాయి. నియంత్రించాల్సిన అధికారులే కాంట్రాక్టర్లు డీలర్లకు కొమ్ము కాస్తున్నారు. కాంట్రాక్టర్లు చేస్తున్న అక్రమాలకు అధికారులు వంత పాడడం చేత వీరి దందా మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. పౌరసరఫరాల శాఖలో మొదట రెండు విభాగాలు ఉంటాయి. సిడబ్ల్యుసి సివిల్ సప్లై కార్పొరేషన్ ఎఫ్‌సిఐ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాల నుండి బియ్యం ఎమ్మెల్ ఎస్ కేంద్రానికి చేరుతాయి. ఎమ్మెఎల్‌ఎస్ వరకు దీనిని మొదటి స్టేజ్ అంటారు. ఎంఎల్ ఎస్ నుండి బయటకు వెళ్లడాన్ని రెండో స్టేజిగా పరిగణిస్తారు. ఎమ్ఎల్ఎస్ సెంటర్ నుండి డిఎం ఇచ్చిన ఆర్వో ఆధారంగా బియ్యాన్ని కాంట్రాక్టర్లు సమకూర్చిన వాహనాల ద్వారా డీలర్లకు చేరుతాయి. ఇదంతా అధికారికంగా జరిగిపోవాలి. కానీ వాస్తవంగా డీలర్లు వినియోగదారులకు అవసరమైన బియ్యాన్ని లిఫ్ట్ చేయరు. ముఖ్యంగా వినియోగదారుడు రేషన్ షాప్ కెళ్ళి థంబు పెడితే బియ్యం అందజేయాలి.కానీ డీలర్ వినియోగదారునికి కిలోకు 10 రూపాయల చొప్పున ఇచ్చి తిరిగి పంపిస్తాడు. మార్చిలో వచ్చిన బియ్యం సగం మందికి తంబు పెట్టుకొని బియ్యాన్ని అందజేశారు. ఈసారి బియ్యాన్ని తీసుకోకపోవడంతో మిగిలిన స్టాకు దృష్టిలో పెట్టుకొని దానిని మినహాయించి ఎమ్ఎల్ఎస్ సెంటర్ నుండి బియ్యాన్ని లిఫ్ట్ చేసుకుంటారు. ఎంఎల్ఎస్ సెంటర్లో మిగిలిపోయిన బియ్యాన్ని ఒకేసారి లారీలో రహస్యంగా రైస్ మిల్లర్లకు తరలిస్తారు. ఈ విషయం ప్రతి అధికారికి తెలుసు. గతంలో కల్వకుర్తి జడ్చర్ల పరిధిలోని రైస్ మిల్లర్లు రహస్యంగా అక్రమ దందా నడుపుతుండగా పట్టుకున్నారు. అయినా అధికా రులలో కాంట్రాక్టు వ్యవస్థలో మార్పు రావడం లేదు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 23,94,503 బీపీఎల్ కార్డులకు 44,14,338 కేజీల బియ్యం అందాల్సింది. మొదటి తారీకు నుండి 15 తేదీల్లోపు బియ్యాన్ని పేదలకు అందజేయాల్సింది. గత ఏడాది రాజాపూర్ లో 25 క్వింటాళ్లు మహబూబ్‌నగర్ అర్బన్ లో 28 క్వింటాళ్లు దేవరకద్రలో 15 క్వింటాళ్లు మహబూబ్నగర్ అర్బన్ లో 15 క్వింటాళ్లు 9 క్వింటాళ్లు రాజాపూర్ లో రెండు క్వింటాళ్లు మహ మ్మదాబాద్ లో 19 క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తు ండగా పట్టుకు న్నారు. మహమ్మదాబాద్ లో 67.99 మహబూ బ్నగర్లో 19 క్వింటాళ్లు హన్వాడ లో ఎనిమిదిన్నర క్వింటాళ్లు మహ బూబ్‌నగర్లో 2.3 క్వింటాళ్లు తరలిస్తుండగా పట్టుకున్నారు. బాల్ నగర్ లో 22.5 క్వింటాళ్లు భూత్పూర్ లో 25 కేజీల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు.

నిర్లక్ష్యానికి పరాకాష్ట

పౌరసరఫరాల శాఖలో నిర్లక్ష్యం వల్ల అవినీతి అక్రమాలు పెట్రేగుతున్నాయి. పౌరసరఫరాల శాఖలో డిఎం డిఎస్ఓ స్థాయి అధికారులు ఉంటారు. ఇద్దరూ జిల్లా అధికారులే. ఒకరు మొదటి స్టేజికి సంబంధించిన అధికారైతే రెండో వ్యక్తి రెండవ స్టేజికి సంబంధించిన అధికారి. పౌరసరఫరాలు వీరి పర్యవేక్షణ కరువైంది. ఎవరైనా అక్రమాల గురించి ప్రశ్నిస్తే అది మా పరిధిలోకి రాదని దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షణ చేస్తారు. డీటీలు సైతం పౌరసరఫరాల శాఖలో ఎటువంటి ప్రమేయం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు శాసనసభ ఎన్నికలు మరోవైపు పార్లమెంట్ ఎన్నికల వస్తున్న నేపథ్యంలో సిబ్బంది కొరత ఉందని పర్యవేక్షణ లోపం కొంత మేరకు ఉందని అధికారులే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

దేశంలో కరువు కాటకాలు సంభవిస్తే నిరుపేదలు ఆకలితో అనుమతించరాదని ఉద్దేశంతో వామపక్ష పార్టీలు అభ్యుదయ వాదుల ఉద్యమాల వల్ల పౌరసరఫరాల శాఖను తీసుకొచ్చారు. ఈ శాఖ ద్వారా పేదోడికి ఆహార భద్రత కల్పించాలన్నదే ప్రధాన ఉద్దేశం. ఏండ తరబడి జరుగుతున్న ఈ సదుద్దేశం నేడు పక్కదారి పడుతుంది. దొడ్డు బియ్యం పేదలు తినడం లేదని చెప్పి చీకటి వ్యాపారానికి తెర లేపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా వచ్చే పేదల బియ్యం ఎమ్మెల్ ఏస్ బాగానే వస్తాయి. అక్కడినుండి డీలర్ షాపులకు పంపే విషయంలోనే అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని జగమెరిగిన సత్యం. ఈ వ్యవస్థకు డిఎస్ఓ డిప్యూటీ తహసిల్దార్లు డిఎం ఎంత మంది ఉన్నా వీరి చేతివాటం వల్ల పేదల బియ్యం పెద్దల బోజ్యంగా మారుతున్నాయి అనే విమర్శలు వస్తున్నాయి.





పౌరసరఫరాల శాఖలో అక్రమాలకు కావులేదు



పౌరసరఫరాల శాఖలో ఎక్కడ అక్రమాలు జరగడం లేదు. అంతా పారదర్శకంగా జరుగుతున్నట్లు. వినియోగదారులే నేరుగా తమ్ము పెట్టి బియ్యం తీసుకెళ్తే ఇక అక్రమాలు జరిగేది ఎక్కడ. ఈ మధ్యకాలంలో వరసగా ఎన్నికలు వస్తువులతో పర్యవేక్షణ కరువైంది. అయినా మా సిబ్బంది క్షేత్రస్థాయిలో బాగానే పనిచేస్తున్నారు. ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వండి. కట్టిన చర్యలు తీసుకుంటాం.

శ్రీనివాసులు డిఎం మహబూబ్ నగర్

మన్నె జీవన్ రెడ్డికి బి ఫారం అందజేత

- మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రేపు నామినేషన్
- జీవన్ రెడ్డి గెలుపునకు కలిసి వస్తున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, టీటీడీ మాజీ బోర్డు సభ్యులు మన్నే జీవన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ లో పార్టీ బి ఫారం అందించారు. ఆయన వెంట చిన్నాన్న అయిన ఎం ఎస్ ఎన్ అధినేత మన్నే సత్యనారా యణ రెడ్డి కూడా ఉన్నారు. బి ఫారం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు అందరి సహకారంతో ఘనవిజయం సాధిస్తామనే నమ్మకం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో కృషి చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

జీవన్ రెడ్డి ఘన విజయం సాధిస్తారు...

ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, అనేకమంది చేసిన తాము చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు కాక ఆర్థికంగా కూడా తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కలిసి వస్తున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు...

రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో... ప్రతిపక్షాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సైతం కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డిని గెలిపించేందుకు ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు గుర్తింపుకు నోచుకోక ఇబ్బంది పడిన వైనాన్ని ఇంకా మర్చిపోలేకపోతున్నారు. చేసిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు లేక పలువురు తీవ్ర మనో వేదనకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న మన్నె జీవన్ రెడ్డిని గెలిపించుకుంటే ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి ఊతం వేసేందుకు అవకాశం ఉంటుందని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు.

నేడు నామినేషన్ వేయనున్న జీవన్ రెడ్డి...

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివస్తుండగా ఆయన జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేయనున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పార్లమెంట్ అభ్యర్థుల తొలి జాబితాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి టికెట్ పొందిన డా. చల్లా వంశీచంద్ రెడ్డి తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థి డా. చల్లా వంశీచంద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్నికలు మనకు ఎంతో కీలకం అని, ఇప్పుడు కనిపించని శత్రువుతో మనం ఈ ఎన్నికల్లో పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి ఇంచార్జిగా వ్యవహరిస్తున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రికి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేం దుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. వచ్చే నలభై రోజుల పాటు పార్టీ కోసం గట్టిగా పనిచేసి డా. చల్లా వంశీచంద్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెల్పించాలన్నారు. వారి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీడబ్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, మహ బూబ్ నగర్ మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, శివ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చలువ వసంత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కెరి అనిత, మైనార్టీ సెల్ చైర్మెన్ ఫయాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, హనీఫ్ హమ్మద్, జిల్లా అధ్యక్షులు అవేజ్, రాములు యాదవ్, డీసీసీ కార్యదర్శి యం.కృష్ణయ్య, జి.చంద్రశేఖర్, మల్లు నర్సింహారెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కార్య నిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి,అనిల్ రెడ్డి, సేవా దళ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'వేసవిలో తుమ్మురుషధ్యం వాడాలి'



బాలానగర్ : రైతులు ఎక్కువగా వరి పైనే ఆధారపడి ఉన్నారు. వేసవిలో తుమ్మురుషధ్యం వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి సూచించారు.బాలానగర్ మండలం పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో పంటలు వెస్తున్నారని తెలిపారు. ఎండలు మండుత ండడంతో బోరు బావులను నీటిమట్టం తగ్గడంతో వ్యవసాయ బోర్ల తగు ముఖం పట్టాయన్నారు. ఆర్థరి పంటలకు తూర్పు సేద్యం ఎంతో అవసరమని నీరు తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. రైతులు ఈ రవి సీజన్లో ఎక్కువగా వరినారులు పెట్టరాదని గతంలోనే రైతులకు తెలపడం జరిగిందన్నారు. ఆరితడి పంటలే పెట్టుకోవా లన్నారు. ఇప్పటికే బోరుబావులలో నీటిమట్టం 500 ఫీట్ల వరకు పడిపోయిందని రైతులు బోరు బావులు కూడా ప్రస్తుతం వేసుకోరాదని సూచించారు.ఎందుకంటే నీటిమట్టం పడిపోవడంతో బోరుబావులలో నీరు రాకపోవడంతో రైతులు పలు ఇబ్బందులకు గురి అవుతారని ఆయన అన్నారు. వేరుశనగ పంటలు చేతికి వచ్చాయని ఇంకా వరి మొక్కజొన్న పలు పంటలు ఇండియా అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామాలలో వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్. ఈ. వెంకటరమణ తెలిపారు. ఆదివారం నవ పేట మండలం లోని కాకర్లపాడు తీగలపల్లి గ్రామాలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు తో కలిసి పరవేక్షించారు. తీగలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా అవుతున్న నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో ఉన్న బోరు బావులు, చేతిపంపులు పనిచేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇలాంటి నీటి సమస్య రాకుండా గ్రామాలలోని పనిచేస్తున్న బోర్లు పనిచేయని వాటి వివరాలు సేకరించి ముందస్తు మరమ్మతులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎంపీడీవో శ్రీనివాసులు ఎంపిఓ బద్రి నాయక్, పంచాయతీ కార్యదర్శి నర్మద ఇతర అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | మార్చి 11, 2024 | www.navatelangana.com

బండారు సునీతకు మహిళా పురస్కారం

నవతెలంగాణ- ఆత్మకూరు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సాహిత్య సాస్కృతిక సంస్థ వారిచే ప్రముఖ కవయిత్రి ఆత్మకూరు బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బండారు సునీత రాష్ట్ర కవితా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం సంస్థ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా పాలమూరు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విషయంపై పట్ల ఉపాధ్యాయులు, కవులు సునీతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ వంగీపురం శ్రీనాథ చారి, సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ , మేకల అనురాధ, కేపీఎల్ సత్యవతి, జ్ఞాన ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ తండ్రి మృతి

- పరామర్శించిన జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు,రామన్ గ్రామ మాజీ సర్పంచ్ కురుమూర్తి తండ్రి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.భౌతిక కాయానికి పూల మాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.వీరి వెంట మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

నేడు ఎస్బిఐ బ్యాంకుల ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ వనపర్తి



ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్రాంచీల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలోని మోడీ ప్రభుత్వం గత నాలుగేళ్ల కాలంలో ఎన్నికల బాండ్లను విక్రయించిందని, అలా ఎన్నికల బాండ్లను విక్రయించడం చట్ట విరుద్ధమని, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లోనూ ఎస్బిఐ బ్రాంచీల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా విక్రయించిన ఎన్నికల బాండ్ల సమా చారాన్ని మార్చి ఆరవ తేదీలోగా ఎన్నికల సంఘానికి ఇవ్వాలని, ఈసీ ఆదే శాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే మార్చి 13వ తేదీలోగా ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గత పరచాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చినా, ఎస్బిఐ వాటిని లెక్క చేయడం లేదని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తికి విరుద్ధంగా పనిచేయడం విచారకరమన్నారు. బాండ్ల వివరాలను వెల్లడించడానికి ఎస్బిఐ జూన్ వరకు సమయాన్ని పొడిగించాలని కోరడం కేంద్ర ప్రభుత్వానికి సహకరించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ నేడు ధర్నాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా చంద్రబోస్ వర్ధంతి



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శనివారం రాత్రి 8 గంటలకు మార్క్స్ భవన్ అమరచింతలో ప్రజా పంతా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) ఎనిమిదో వర్ధంతి నిర్వహించారు. సందర్భంగా అమరచింత మార్క్స్ భవన్లో రవన్న కు పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి రాజన్న రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యం, పార్టీ జిల్లా నాయకులు రాజు, పార్టీ పట్టణ కార్యదర్శి సామేలు, మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో జన్మించిన రవన్న ఆదివాసుల హక్కుల కొరకు గిరిజనుల భూమి పై హక్కు కల్పించడం కోసం పేదల కోసం కార్మిక కర్షకుల కొరకు 50 సంవత్సరాలు పైగా అనేక ఉద్యమాలు అనేక పోరాటాలకు నాయకత్వం వహించినటువంటి గొప్ప నాయకుడు రవన్న అని గుర్తు చేశారు అలాంటి మహనీయుని యొక్క ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని గుర్తు చేశారు. రవన్న లక్ష్యాలు ఆశయాలు నెరవేరాలంటే ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేయాలని కార్మిక వర్గం రైతులు కూలీలు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కార్యకర్తలు అందరూ నిరంతరం ప్రజల లోపల ఉండి ప్రజల కొరకు పనిచేసినప్పుడే రవన్నకు నిజమైన నివాళిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల, పట్టణ నాయకులు కురుమన్న, మసలమని, భక్తరాజ్, ప్రేమరత్నం, జిలాని, సత్తన్న, ఏసన్న, భీమన్న, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవదానం,అరుణోదయ జిల్లా నాయకులు బి విజయ్‌కుమార్, మహమూద్‌లి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పరమేశ్వర స్వామి జాతర



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో చెరువులో వెలసిన శ్రీ పరమేశ్వర స్వామి జాతర నేటి నుండి వారం రోజులపాటు కొనసాగుతుంది. 464 యేండ్ల క్రితం కొలువు దీరిన శివుడు దేవాలయం నిర్మించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా జాతర మహోత్సవాలు నిర్వహించారు.వారం రోజులపాటు పల్లకి సేవ, తేరు మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు జాతర మైదానంలో చిన్నపిల్లల ఆహ్లాద నిమిత్తం రంగుల రాట్నం, మిఠాయి దుకాణం, వివిధ దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం మొదటి తేరు, మంగళవారం రెండో తేరు, మూడో రోజు పల్లకి సేవ తేరు మహోత్సవం నిర్వహించి పెద్ద మొత్తంలో బాణ సంచ కాల్చి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది.

అంజన్న ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని పాత పల్లి శ్రీ చింతలకుంట ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఆది వారం అమావాస్య సందర్భంగా పూజారి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణలో బాగంగా ఈ ఆదివారం అమావాస్య సందర్భాన గొల్లబయ్య ఉషనయ్య నాయుడు కుటుంబ సభ్యుల అధ్వర్యంలో అన్న దానం చేశారు. పాతపల్లి యువజన సంఘాల సభ్యులతో పాటు శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య నాయుడు, సర్పంచ్ రవీంద్ర నాయుడు, బీముడు, లక్ష్మయ్య, శివయ్య, గోవర్ధన్, జయంత్, అలివేలమ్మ, దేవమ్మ,ఉమ మహేశ్వరి,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహిళ సంఘాలకు మహర్దశ ..!

- మహిళా సంఘాల బలోపేతం
- రుణాలకు వడ్డీ మాఫీ,
- సొంత భవనాల నిర్మాణం
- కుట్టు మిషన్ల పంపిణీ కి ప్రభుత్వం ఏర్పాట్లు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలో ఏడు గ్రామాలకు సొంత భవనాలు లేవు ఒకటి బాలకృష్ణాపురం, మూలమల్ల, మేడపల్లి ,కొంకొల వాని పల్లి, కత్తిపల్లి ఆరెపల్లి ,పిన్ని చర్ల గ్రామాలకు సొంత భవనాలు లేవు.కావున సొంతభవనాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దృష్టి సాధించింది. మహిళలకు బ్యాంకుల ద్వారా సంఘాలకు రుణాలు అందించడం స్వలంబన అందించడం మహిళలు వివిధ వ్యాపారాలు, టైలరింగ్, బట్టల వ్యాపారం మొదలగు వాటికోసం లక్ష నుండి 20 లక్షల వరకు రుణాలు మంజూరు చేయించడం వంటి పనులు నిర్వహిస్తుంది. ప్రభుత్వ నుండి రావలసిన వడ్డీ నిధులు జమ కొంతకాలంగా అంటే గత ఏడాది ఆగస్టు వరకు 9,750 కోట్ల గాను 1,250 కోట్ల బడ్జెట్ ను ప్రభుత్వం ప్రస్తుత విడుదల చేయడం జరుగుతుంది. ఆత్మకూరు మండలంలో మొత్తం సంఘాలు 380 ఉండగా ,మొత్తం గ్రామ సంఘాలు 15 ఉన్నాయి, బ్యాంకులు లింకేజ్ సంబంధించి 2023 బి24 టార్గెట్ ప్రగతిలో ఉన్నవి,వివిధ బ్యాంకులో ఉన్న సంఘాలు ఎస్బిఐ నుంచి 276 సంఘాలకు 1027.95 రూ. రూపాయలు ఏపీజీవీబీ నుండి 34 సంఘాలు 194.18 రూపాయలు మొత్తం టార్గెట్ ప్రగతిలో ఉన్నాయి 310 సంఘాలకు గాను 1222.13 రూపాయలు ఉన్నాయి.





అదేవిధంగా 2023బి24 గ్రౌండ్లో ఉన్న సంఘాలు, ఎస్బిఐ నుండి 40 సంఘాలు 3,09,3500. రూ ఏపీజీవీబీ నుండి 1,సంఘం 3,లక్షలు మొత్తం 41 సంఘాలకు గాను 3,12 వేల ,35 వేలు గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయి, అదేవిధంగా శ్రీనిధి డిపాజిట్లు ప్రగతి సాధించినది. 2023 బి24 నందు 392 సంఘాలు ,20,14,499. రూ రూపాయలు, డిపాజిట్ ప్రగతిలో ఉన్నవి 171 సంఘాలు, 4 లక్షల 63,358,అదేవిధంగా శ్రీనిధి రుణాలు మంజూరు సంఘాలు వివో ఎస్ 15, 591147620. రూ. అదేవిధంగా పిఎం ఎఫ్ ఈ,120 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మండలంలో మొత్తము 15 బుక్ కీపర్ లో ఉన్నారు. ఇద్దరు సిసిలు విధులు నిర్వహిస్తున్నారు. సీసీల చేతివాటం., వివిధ గ్రామాలలో మహిళల సమాఖ్య సభ్యులకు కొత్త రుణం మంజూరైన తర్వాత తిరిగే రికార్డులు నమోదు చేసి పంచే సందర్భంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు మహిళ సంఘ సభ్యులు ద్వారా తెలుస్తున్నది. గతంలో గ్రామాలలో ఒకే బుక్ కీపర్ లు లేకపోవడం. గతంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మహిళా సభ్యులు కొంతమంది కట్టడం వాటికి ఒకరికి వ్యక్తిగత బుక్కులలో రాసి ఇవ్వాలి. అయితే అప్పుడు చాలా మట్టుకు వ్యక్తిగత పాస్‌బుక్‌ల్లో రాయడం లేదని చేప్పారు. కావున భవిష్యత్తులో ఇబ్బంది రాకుండా ప్రతి ఒక్కరికి సంఘంలో ఉన్న ప్రతి సభ్యులకు ఒక ఖాతా పుస్తకం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి వారు ఇదివరకు ఎంత కట్టింది ,ఎంత కట్టవలెను వివరాలతో రాసి ఇచ్చినట్లయితే భవిష్యత్తులో సమస్యలు రాకుండా సాఫీగా సాగే అవకాశం కలదని తెలిపారు. మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మహిళా సంఘాలకు రుణాలపై వడ్డీ మాఫీకీ నిర్ణయం తీసుకోవడంమరియు కొత్త భవనాలు ఏర్పాటు నిజం తెలుసుకోవడం వలన మహిళా సంఘాలు పటిష్టపడే అవకాశం కలదు.

జిల్లామండలలోని మహిళా సమాఖ్యలకు మంచి రోజులు రానున్నాయి. ఇటీవల రాష్ట ప్రభుత్వం మంచి శు భవార్త తెలిపింది.ముఖ్యంగా రుణాలకు వడ్డీ మాఫీ, దశలవారీగా మహిళా భవనాల నిర్మాణం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు బట్టలు కుట్టుటకు మిషన్లు పంపిణీ చేసి మహిళా సంఘాల ద్వారా అవకాశం కల్పించడం. మొదటిగా దారిద్ర రేఖకు ఉన్న వారిని గుర్తించి వారిని అభివృద్ధి పరచడం కోసం ఏర్పాటుచేసిన వెలుగు ప్రాజెక్టు నుంచి అంచలంచెలుగా ఏదుగుతూ ప్రస్తుతం సెర్ప్ గా నిర్వహణ కొనసాగుతుంది. సమిష్టి చర్యల ద్వారా సమాచార ఎంపికలను చేసుకొని అమలు చేయడం ద్వారా వెనుకబడిన కమ్యూనిటీ మార్పు కోసం అవకాశాలను గ్రహించడం మరియు వారిని మార్పు తీసుకురావడం సెర్పు యొక్క లక్ష్యం. మహిళ లు సర్వత ముఖోభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతున్నదని పలువురు తెలిపారు.ఏ దేశంలో స్త్రీ ఆర్థిక, రాజకీయ సామాజిక స్వాలంబన కలిగి ఉంటుందో ఆదేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నారు. ప్రస్తుతం మహిళా సంఘాలలో 2010 నుంచి బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న వారు వాటికి వడ్డీ మాఫీ 1200 కోట్లు వడ్డీ సెర్ప్ కు ప్రభుత్వం ఇచ్చుటకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నది. అదేవిధంగా వివిధ గ్రామాలు ప్రతినెల రెండుసార్లు సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు సొంతభవనాలు అవసరమైతే చాలా గ్రామాలల్లో భవనాలు లేకపోవడంతో సమస్యగా మారింది.

వంశీ చంద్ గెలుపుకు కృషి

-అమరచింత మండల కమిటీ పిలుపు



నవ తెలంగాణ-ఆత్మకూరు

వంశీ చంద్ గెలుపుకు కృషి చేస్తోందని అమర చింత మండల కమిటీ పిలుపు నిచ్చారు. అమర చింత మండల కేంద్రంలో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డినీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి గా ప్రకటించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలుపుతూ పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అమరచింత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మక్తల్ నియోజక వర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి,టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర ఛైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశా మన్నారు. తర్వాత ప్రధాన రహదారి పై బాణసంచా కాల్చరు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యూబ్ ఖాన్, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్ ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తౌఫిక్, మండల అధ్యక్షుడు హరీష్ నాయక్,మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పురం రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు పోతు శ్రీధర్,చిన్న ,బుచ్చి రెడ్డి ,రాకేష్ గౌడ్,దేవరకొండ మోహన్, కృష్ణ నాయక్, ఆంజనేయులు, యాదగిరి, దేవరాజు, తిరుపతి, సుధాకర్ ,శంకర్ బాబు, సవరన్న, కురుమూర్తి, శరత్,వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో పెద్దలు కమిట లక్ష్మారెడ్డి అనారోగ్యంలో మరణించారు.ఈ విషయం తెలిసిన వేంటనే అమరచింత పట్టణం లోని వారి స్వగృహంలో వెళ్లి కమిట లక్ష్మారెడ్డి గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర ఛైర్మెన్ కేశం నాగరాజు గౌడ్, బాలకృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడుపోషిరిగారీ విష్ణు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుశ్యామ్,ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్ ,మాజీ ఎంపీటీసీలు విష్ణు, తిరుమలేష్,పట్టణ ఉపాధ్యక్షులు పోతు శ్రీధర్, విజయ్,మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి ,చిన్న,యాదగిరి,సైమన్,తిరుపతి,బాలరాజు ,సుధాకర్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మట్టి కుండ నీళ్లే మేలు

- మట్టి కుండ నీరు చల్లగా
- కుల వృత్తులను ఆదరించాలి

వేసవికాలం వచ్చిందంటే చల్లదనం కోసం ప్రజలు ఆరాటపడుతుంటారు మరి ముఖ్యంగా మట్టి కుండ నీళ్లు తాగడానికి ఎంతో మంది ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే మట్టి కుండ నీళ్లు చల్లదనంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఫ్రిడ్జ్ వాటర్ తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడం గొంతు పట్టుకోవడం శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుంది. మట్టి కుండ నీళ్లు అయితే ఇలాంటి ఆరోగ్య సమస్యలు సైతం అందువల్లనే వేసవికాలంలో మట్టికుండలకు ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తారు. మట్టి కుండనీరు చల్లగా ఉంటుంది ఆరోగ్యానికి అండగా ఉంటుంది. పెబ్బేరు పురపాలక కేంద్రం బస్టాండ్ సమీపంలో వృత్తిదారులు మట్టికుండలను విక్రయిస్తున్నారు.

నవతెలంగాణ- పెబ్బేరు



కులవృత్తులను ఆదరించండి

వృత్తిదారుడు కుమ్మరి నాగన్న

మట్టి కుండ నీళ్ల తాగడం వల్ల ఆరోగ్యాలు బాగుంటాయి. పూర్వకాలం నుండి ప్రజలు మట్టికుండలను ఎక్కువగా వాడుతారు. పేదలతో పాటు ధనికులు సైతం ఇంట్లో వేలాది రూపాయలతో తీసుకున్న ఫ్రిజ్లు ఉన్నప్పటికీ మట్టికుండ నీళ్ల తాగడానికి ఇష్టపడతారు. అందరూ మట్టి కుండలు వాడటం వల్ల తమ కుల వృత్తులను ఆదరించిన వారు అవుతారు.

మట్టి కుండ నీటితో మధురానుభూతి



వేసవికాలంలో మట్టి కుండ నీళ్ల తాగితే మధు రానుభూతి కలుగు తుంది. కుండనీరు తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటుందని దీంతోపాటు వృత్తిదారులను ప్రోత్సహి ంచడం కూడా మంచిది.

ఫోటోగ్రాఫర్ చంటి

కుండనీరు ఆరోగ్యానికి మేలు



మట్టి కుండ నీళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఎన్నో రకాల పోషకాలు కూడా దానివల్ల పొంద వచ్చు. ఫ్రిజ్ వాటర్ తాగడం వల్ల గొంతు పట్టుకోవడం వంటి సమస్యలు ఈ మధ్యకాలంలో ఎక్కువ అయ్యాయి కుండనీరు అయితే ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు వేసవి దప్పిక తీరుతుంది.

గ్రామీణ వైద్యుడు వీరయ్య

పేకాట రాయుళ్ల పట్టివేత

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని కత్తిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచార మేరకు ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ , సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకున్నారు.వారి నుంచి 5220 రూపాయలు, నాలుగు బైకులు, ఐదు సెల్ ఫోన్లు ,స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై వ్యక్తులతో పాటు స్థలం నుంచి పారిపోయిన ఎనుముల విజయ్ కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

మతం ముసుగులో దోపిడి

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వర్, మోహన్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూరు

మతం ముసుగులో దోపిడీ, మూఢనమ్మకాలు పెరిగాయని, ప్రతి కార్యకర్త ప్రజలను చైతన్యం చేసేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వర్, మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. అమరచింత మండలం కొంకలోని పల్లి లో సిపిఐ మక్తల్ నియోజకవర్గ కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతుల లో ఉమామహేశ్వర్ 'మతం-మార్క్సిస్ట్ దృక్పథం'అనే అంశంపై, మోహన్ రెడ్డి 'ప్రపంచీకరణ- ఆర్థిక సంక్షోభం'అంశంపై మాట్లాడారు. మతం వ్యక్తిగతమని, బీజేపీ రామ మందిరం పేరుతో ప్రజల్ని మత్తులో ముంచి అధికారంలోకి మళ్లీ రావాలని కుట్ర చేస్తోందన్నారు. దేశంలో మత గ్రంథాల పుట్టుక ముందు ప్రజలకు మతమే లేదన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. అంతేగాక మతం ముసుగులో ప్రజా దోపిడీ జరుగుతోందన్నారు. కర్మ సిద్ధాంతాన్ని తెచ్చి మనువాదులు ప్రజలు చైతన్యం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో ఆకలి, ధరలు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, భూ సమస్య ఎన్నో సమస్యలు ఉన్నాయని, ప్రజలు ప్రశ్నించకుండామతం పేరుతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. అత్యధిక మంది పేదల ప్రయోజనాలను పక్కనపెట్టి, సంపన్నులకు దేశాన్ని దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రపంచీకరణ విధానం లాభం ప్రధానంగా ఉంటుందని కష్టజీవుల ప్రయోజనాలు నెరవేరమన్నారు. ప్రపంచీకరణ వచ్చాక శ్రమ దోపిడి మరింత పెరిగిందన్నారు. హక్కుల కోసం పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పార్టీ నిర్మాణం గురించి మాట్లాడగా, ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలు పాడి కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం ,జిల్లా కార్యదర్శి విజయరాములు, ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్, అమరచింత పట్టణ కార్యదర్శి భాస్కర్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, ప్రజానాట్యమండలి వనపర్తి జిల్లా అధ్యక్షులు వంకాగోపాల్, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, మల్లేష్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్

కందనూలు : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున సోమవారం మార్చి 11న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహ బూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారానికై నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసిన విషయాన్ని గమనించి జిల్లా ప్రజలు వ్యయప్రయాసాలకోర్చి నాగర్‌కర్నూలు కలెక్టరేట్‌కు రావద్దని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియలు ముగిసిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసా గుతుందని, అప్పటి వరకు ఈ విషయాన్ని ప్రజలు గమనించి జిల్లా యంత్రాం గానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

ప్రభుత్వ పథకాల అమలులో 5శాతం వికలాంగులకు కేటాయించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్



కందనూలు : ప్రభుత్వ పథకాల అమలులో 5శాతం వికలాంగులకు కేటా యించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ అన్నారు. ఆదివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల అధ్యక్షులు ఆనంద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని, నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడం ద్వారా లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయి. వికలాంగుల పెన్షన్ నిధులను ప్రధానమంత్రి ఆవా స్ యోజన వంటి అనేక పథకాల ప్రచారానికి వినియోగిస్తున్నారు. జమ్మూకా శ్మీర్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 2.83 కోట్లు ప్రభుత్వ ప్రచారం కోసం వినియో గించారని కాగ్ నివేదిక వెల్లడించింది. ప్రపంచ జనాభాలో 16శాతం మంది వికలాంగులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దేశంలో 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారని అంచనా. పాలకులు అనుసరిస్తున్న విధా నాల మూలంగా వికలాంగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవ ర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021-22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడీఐడీ కార్డులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 1,74, 25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09లక్షల మందికి యూడీఐడీ కార్డులు జారీ చేసినారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17(ఎ) పేర్కొందన్నారు. కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదు. గ్రామపంచా యతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామస్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48లక్షల మంది వికలాం గులున్నారు. తెలంగాణ డిశబ్లెడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారున్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారు. పెన్షన్ 6వేలు పెంపు, ఉచిత విద్యు త్ ప్రయాణ సౌకర్యం, శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని, 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం అమలు కోసం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం ప్రభుత్వం కృషి చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ మండల నాయకులు ఆనంద్, సుధాకర్, గోపన్న, ఖాద్రి, కేశవులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వడ్డెర సంఘం ఏకగ్రీవ ఎన్నిక



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్‌లో నూతన వడ్డెర సంఘా న్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా పీట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఈ.గోవింద్, ప్రధాన కార్యదర్శి ఈ.సత్యనారాయణ, కోశాధికారి కొమిరే తిరుపతయ్య, సలహాదారులు ఇరగదిండ్ల బాలయ్య, పీట్ల చిన్న వెంకట స్వామిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం కమిటీ ఉపాధ్యక్షులు ఈరగ దిండి మల్లేష్, ఉపాధ్యక్షులు దండుగుల మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి జరుపటి రాజు, సహాయక కార్యదర్శి ద్యారంగుల నరేష్, పాల్గొన్నారు.

ఘనంగా మల్లెలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

తెలకపల్లి : మండల కేంద్రంలో వెలసిన మేదరుల ఆరాధ్య దైవం మల్లెలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమై నట్లు మేదరుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి ప్యారసాని రామకృష్ణ తెలిపారు. 19వ వార్షికో త్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాలు, వడి బియ్యం నిర్వ హించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మల్లెలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ప్యారాసాని రామకృష్ణ, మండల సంఘం సభ్యులు నారాయణ, బాలస్వామి, బాలరాజు, మహిళా సంఘం సభ్యులు, మేదర సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



మెపా రాష్ట్రా కమిటీ ఎన్నిక

- రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా కొంకలి మధుసూదన్ ముదిరాజ్



నవతెలంగాణ- బిజినేపల్లి

ముదిరాజు ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన కొంకలి మధుసూదన్ ముదిరాజ్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొంకలి మధుసూదన్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్థులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని, వెంటనే ప్రస్తు తం ఉన్న బీసీ-డీ గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసు కోవాలని మెపా ఉద్యమిస్తున్నదన్నారు. తమను వెంటనే బీసీ-ఏలోకి మార్చాలని, లేదంటే ప్రత్యేక రిజర్వేషన్ గ్రూపును ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెలలో జరిగే కులగణనలో ముదిరాజ్ జనాభాను క్షుణ్ణంగా లెక్కించాలని, అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రారంభించేలా కృషి చేయాలన్నారు. రూ.వెయ్యి కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు.

ఆశలు అడియాశలేనా..?

- మరుగునపడిన జటప్రోలు, మల్లేశ్వరం ఎత్తిపోతల పథకాలు
- శిథిలావస్థకు చేరిన వైనం
- 33 కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యం
- త్వరగా పరిష్కారం చేయాలి : రైతులు

నవ తెలంగాణ- పెంట్లవెల్లి

కృష్ణానది తీరం వెంబడి నిర్మించినటువంటి జటప్రోలు, మల్లేశ్వరం ఎత్తిపోత ల పథకాలు ఎటువంటి ఉపయోగంలో లేకుండా నిరుపయోగంగా మారాయి. తీరా ప్రాంతాల్లో ఉన్నటువంటి జటప్రోలు, మంచాలకట్ట, ఎంగంపల్లి, వేంకల్ రైతులు సాగునీటి కోసం ఆకాశానికేసి చూడడం తప్ప ఎటువంటి లాభం లేకుం డా పోయింది. గతంలో ఈ ఎత్తిపోతల పథకాలు మురిపించిన కొన్ని సంవత్సరా లకు ఆశలు అడియాశలుగానే మిగిలిపోయాయి. అక్కడ ఉన్నటువంటి సామాగ్రి తస్కరణకు గురికావడం, కట్టడాలు శిథిలావస్థకు చేరడం జరిగింది. రూ.33కోట్ల తో చేసినటువంటి ప్రతిపాదనలు దస్త్రాలలోనే మగ్గుతున్నాయి. దీంతో ఈ తీరవా సుల సాగునీటి కన్నీటి గోసతీరడం లేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ యొక్క సాగు భూములను నివాసాలను వదులుకొని ఎగువ ప్రాంతాలకు వచ్చి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఇక్కడికి వచ్చిన తమకు సాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. పక్కనే ఉన్నటువంటి కృష్ణానది ప్రవాహం. దీంతో 1993-94 సంవత్సరాలు ఎంగం పల్లి ఎత్తిపోతుల కోసం రూ.2.50కోట్లు ఖర్చు చేశారు. వెంకల్‌లో ఎత్తిపోతుల నిర్మాణం కోసం 1997-98 సంవత్సరంలో రూ.1.50కోట్లు ఖర్చు పెట్టి ఎత్తిపోతల నిర్మాణం చేశారు. కొంతకాలం ఎత్తిపోతలలో పనిచేసిన కాలక్రమమైన మరుగున పడ్డాయి. చిన్న నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్మాణం చేశారు. 2023 జల వనరుల శాఖ పరిధిలోకి ఈ పథకాలను చేర్చారు. పునరుద్ధరణ చేసిన ఎంగంపల్లి ఎత్తిపో తుల, వెంకల్ ఎత్తిపోతలను పనిచేయవని అధికారులుపై అధికారులకు నివేదిక ను పంపించారు. వీటి స్థానంలో రూ.33కోట్లతో మల్లేశ్వరం గ్రామంలో మరో ఎత్తిపోతులకు ప్రతిపాదన చేశారు. మల్లేశ్వరం, వెంకల్, ఎంగంపల్లి శివారులో సుమారు 1100 ఎకరాల భూమికి సాగునీరు అందించడానికి ప్రతిపాదన చేశారు. కానీ రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడం వలన ఈ ఎత్తిపోతలలు దస్త్రాలకు పరిమితమయ్యాయి. దీనితో కృష్ణనది తీర ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తప్పడం లేదు. దీనితో వారు బోర్లు వేయించుకున్నారు. దీనితో రైతులు ఈ సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లాలని తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





ఎత్తిపోతల పథకాలను తక్షణమే అభివృద్ధిలోకి తేవాలి..



కృష్ణానది తీరం వెంబడి ఉన్నటువంటి మల్లేశ్వరం, జటప్రోలు ఎత్తిపోతల పథకాలను అభివృద్ధిలోకి తెచ్చి వాటికి మరల పూర్వ వైభవం తీసుకువచ్చి రైతులకు ఉన్నటువంటి సాగునీటి కష్టాలను తీర్చాలి. సాగునీరు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వందల ఎకరాల సాగు భూమి బీడు భూమిలా మారింది. ప్రభుత్వం స్పందించి రైతులకు సాగునీరు అందించాలి.

- ఈశ్వరీ కుమారి నరసింహా, ఎంపీటీసీ మల్లేశ్వరం

మహిళలు మరింత అభివృద్ధి సాధించాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కందనూలు

మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ



కార్యాలయంలో ప్రజా సంఘాలు ఐద్వా, సీఐటీయూ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో మహిళలు పురోగ తి సాధిస్తున్నారన్నారు. విద్యా వైద్య రంగాలలో ఎనలేని ప్రగతి సాధిస్తూ దేశంలోకె ల్లా మహిళల పాత్ర అత్యంత భూమిక పోషిస్తుందన్నారు. దీని మూలంగా వారి యొక్క ఆర్థిక జీవన పరిస్థితులు మెరుగుపడి సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల ని ఆమె పిలుపునిచ్చారు. మహిళల యొక్క సమానత్వం కోసం వారు సామాజిక న్యాయం సాధించడానికి ఈ దేశంలోనే ఆదర్శంగా నిలిచి మహిళల యొక్క ఖ్యాతి ని దేశానికి పరిచయం చేసిన గొప్ప మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే అడు గుజాడల్లో మనమంతా ముందుండాలని మహిళా రిజర్వేషన్లలో 33శాతం వృద్ధి సాధించడానికి మరింత పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి తమ రెక్కలను ముక్కలు చేసుకుని తమ జీవితాల బాగు కోసం ముందుకు నడిచే గొప్ప మానవతామూర్తులు మహిళలని వారికి మరింత తోడ్పా టు అందించాలన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు చదువు అందరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం మహిళలు



మరింత ఉత్సాహంగా విద్యపై దృష్టి పెట్టాలని ఆమె మహిళాలోకానికి పిలుపు నిచ్చారు. ఈ దేశానికి పోరాట స్ఫూర్తి నేర్పింది కూడా మహిళ అని ఆమె గుర్తు చేశారు. కావున రానున్న రోజుల్లో మహిళలు మరింత అభివృద్ధి పదంలోకి దూసు కెళ్లాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి వర్ధం పర్వతాలు, రామయ్య, గుంపల్లి అశోక్, జయశ్రీ, భాగ్య, అమీనా, కృష్ణవేణి, వెంకటమ్మ, అలివేల పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ మనువాదం మెజారిటీ ప్రజల కు చదువులు నిషేదించిందని వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి బాయి పూలే అన్నారు. తొలుత దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచ డానికి అజ్ఞానంలో ఉంచడానికి చదువును నిషేధించిందని ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కృషి చేసిన సావిత్రిబాయి పూలేను సమాజమంతా స్మరించుకోవాలన్నారు. పేదలకి సామాజిక సేవ చేయడం పేదల జీవితాల్లో మమేకం కావడం ఆమె ప్రత్యేకతని చెప్పారు. నాడు సావిత్రిబాయి పూలే అస్పృశ్యులు మహిళల చదువుపైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆమె ఆశయాలకు తిలోదకాలిస్తూ నేటి కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో దళితులు పేదలను ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తుందన్నారు. ఆ ముసుగులో మనువాదం ప్రవేశపెడుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే తుది శ్వాస విడిచే సమయంలో ప్లేగు వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందిస్తూ అదే వ్యాధి ఆమెకు సోకి మరణించారన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కుంకేశ్వరం ప్రణయ్, రాఘవ, నరసింహ, కృష్ణయ్య, చంద్రయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన అక్షర జ్యోతి, స్త్రీ విద్యాభివృద్ధి, హక్కుల కోసం వారి చైతన్యం కోసం నిరంతరం సేవలందించిన తొలి తరం ఉద్యమకారిణి, చదువుల తల్లి సావిత్రి బాయి పూలె 127వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్‌లు కార్యక్రమాన్ని ఉదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిడికిళ్ల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుపతయ్య, రైతు సంఘం జిల్లా



అధ్యక్షులు నిరంజన్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేష్, బీసీసేన నియోజకవర్గం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, చెన్నయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలోని కేవీపీ ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు మాట్లాడుతూ మనువాదం మెజారిటీ ప్రజలకు చదువులు నిషేదించిందని వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి భాయి పూలే అన్నారు. తొలుత దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచడానికి అజ్ఞానంలో ఉంచడానికి చదువును నిషేధించిందని ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మెజారిటీ ప్రజల కు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కృషిచేసిన సావిత్రిబాయి పూలేను సమా జమంతా స్మరించుకోవాల్సి ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, కేవీపీఎస్ నాయకులు గోవర్ధన్, జ్ఞానేంధర్, ఆదిరాజు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం తథ్యం

- ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్
- రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు సాదించడం ఖాయం
- ఎస్సీ సామాజిక వర్గంలో అత్యధికంగా ఉన్న వర్గానికే సీటు కేటాయింపు



నవతెలంగాణ- బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. మండలంలోని వట్టెం వెంకన్న స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యే క పూజలు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజలు భరించ లేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపారన్నారు. ప్రజల పక్షాన గొంతెత్తి పోరాటం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్ రెడ్డిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకా న్ని ఒమ్ము చేయకుండా రేవంతన్న దండు ప్రజా పాలన కు అండగా ఐకమత్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీ లను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఇప్పటికే 4 గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అలాగే సోమవారం మరో రెండు గ్యారంటీలను సీఎం అమలు ప్రకటన చేయబోతున్న ట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, ఆలం పూర్ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మ న్లు, మాజీ ఎమ్మెల్యే లు, కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల్లోని నాయకు లు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేసేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెం ట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 3 లక్షలకు పైగా ఓట్ల భారీ మెజార్టీతో గెలిచి ఎంపీ సీటు హస్తగతం చేసుకోవడం ఖాయమన్నా రు. కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ సీటుకు దరఖాస్తు చేసుకున్న 26 మందిలో ఎవ్వరికి టికెట్ ఇచ్చిన వారి గెలుపు కోసం చిత్తశుద్ధి పని చేస్తామన్నారు. ఏఐసీసీ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డిలు ఎస్సీ సామాజిక వర్గంలో అత్యధికంగా ఉన్న ఉప వర్గానికి చెందిన వ్యక్తికే ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎవ్వరికి అవకాశం వచ్చిన కాంగ్రెస్ కార్యక ర్తలు, నాయకులు కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపు కోసం ఆహోర్నిషు లు కృషి చేయాలని కోరారు.

గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎదురించి పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ప్రజా పాలనలో 6 గ్యారంటీల ఫలాలు నిజమైన అర్హులకు అందాలంటే ఎంపీ సీటు సాధించు కోవడం ఎంతో ముఖ్యమన్నారు.

అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కోడిదల రాము మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పదేపదే మాట్లాడుతూ గుంపు మేస్త్రి అని సీఎంను అంటున్నారు. కానీ గుంపు మేస్త్రి అర్థం పది మందికి ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ పాలనలో మాత్ర మే ఉపాధి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, మిద్దె మల్లేష్, వెంకట స్వామి, రామకృష్ణ, రాము, మిద్దె శ్రీశైలం, భగవంత్ గౌడ్, వాల్యా నాయక్, తిరుపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిప్పంటుకొని ఫామ్ ఆయిల్ మొక్కలు దగ్ధం

నవతెలంగాణ- పెంట్లవెల్లి



కొండూరు గ్రామంలో శంకర య్య అనే రైతు పొలంలో మూడెకరా లలో పామాయిల్ మొక్కల సాగు ను చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు గా శంకరయ్య పామాయిల్ మొక్కలు సాగు చేస్తూ తమ జీవనాన్ని కొనసాగి స్తున్నాడు. శనివారం అధిక ఉష్ణోగ్రత ల కారణంగా పామ్ ఆయిల్ మొక్కల కు నిప్పుండుకొని మొక్కలు దగ్ధమ య్యాయి. దీంతో రైతు శంకరయ్య కండిపాపల చూసుకు న్నటువంటి తన మొక్కలు ధ్వంసం అయ్యాయని పంట చేతికి వచ్చే సమయానికి ఇలా కావడం వలన చాలా బాధగా ఉందని ఆయన అన్నారు. మాలాంటి రైతుల కు ఎప్పుడు కన్నీటి గోసే మిగులుతుం దని ఆయన వాపోయారు. ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం చెల్లిం చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సీసీ రోడ్డు ప్రారంభం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మామి ళ్ళపల్లి గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు గ్రామస్తులతో కలిసి మండల ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో వీధిలలో సీసీ రోడ్డు పనులను నాణ్యతతో సక్రమంగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీ రామలక్ష్మ మ్మ, గుడి చైర్మన్ రాజాలరావ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారుల వలకు చిక్కిన భారీ చేప



మక్తల్ : మక్తల్ మండలంలోని పసుపుల గ్రామం వద్ద క్రిష్ణానదిలో మత్స్యకారుల వలకు భారీ చేప చిక్కింది. ఆదివారం ఉదయం నదిలో చేపల వేటకు మత్స్యకారులు వెళ్లగా... దాదాపు 30 కిలోల బొచ్చె రకానికి చెందిన చేప వలలో పడినట్లు నర్సింహ, ఆనంద్, పరశురాం తెలిపారు. 30 కిలోల భారీ చేప అరుదుగా లభిస్తాయని, మార్కెట్‌లో వీటికి మంచి ధర పలుకుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన 'పది' ప్రశ్నాపత్రాలు



ఊట్కూర్ : మండలకేంద్రమైన ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌కు పదవ తరగతి ప్రశ్నా పత్రాలు చేరాయని అధికారులు తెలిపారు. ఈ నెల 18 నుంచి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబం ధించిన ప్రశ్న పత్రాలు రెండవ సెట్ రావడం జరిగిందని, మండల ంలోని నాలుగుసెంటర్లలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పులి మామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీలలో పదో తరగతి పరీక్షలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చినట్లు పరీక్షా సెంటర్ స్టూడెంట్ సురేష్ చీఫ్ సూపరింటెండెంట్ రాజగోపాల్ , రఘువీర్ , సత్యనారాయణ, రాములు, డిపార్టెంటల్ ఆఫీసర్లు రవి ,దత్తు రావు , భాస్కర్ వెంకట్రాములు తెలిపారు. ఊట్కూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పదో తరగతి పరీక్ష సెంటర్‌లో112 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 121 మంది విద్యార్థులు , పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160 మంది, పులిమామిడి కేజీబీవీలో 98 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారాని అధికారులు తెలిపారు.

పంటతడికి.. కంటతడి..!

- నెర్రెలు బారుతున్న పంటపొలాలు
- లిఫ్ట్ ఇరిగేషన్లపై అధికారుల అలసత్వం
- నదిలో అడుగంటుతోన్న నీరు
- ఆయకట్టు రైతుల గగ్గోలు
- ఆదుకోవాలంటూ రైతుల వేడుకోలు







క్రిష్ణా : మండల కేంద్రంలో రెండు నదులు పారుతున్న పరివాహక ప్రాంతలైన గ్రామంలో నదులు ఎండిపోయి వరి పంటపై ప్రభావం చూపి నీరు లేక వరి పొలాలు నెర్రెలు బారుతున్నాయని నదీ పరివాహక ప్రాంత రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాల వద్ద ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన నీరు లేక మూతపడ్డాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పంటలపై నిర్లక్ష్యం వహి స్తు న్నారని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. రెండు నదు లున్న గ్రామాల పశు, పక్షులకు తాగడానికి నీళ్ల లేక విలవిల కొట్టుకుపోతున్నాయని, నీటిలో చేపలు చిన్న జీవు లు చనిపోయి దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు నదుల సజీవతను కాపాడవలసిన బాధ్యత మరిచిపోయారని , ఈ యాసంగిలో పొట్ట దశలో ఉన్న వరిపంట పొలాల్లోకి నీరు రాకపోవడంతో వరి పొలాలు ఎండి పోతుండటంతో రైతు లు ఆందోళన చెందుతున్నారు. వేల రూపాయల పెట్టుబడి పెట్టామని, నీరు రాకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాక ఇప్పటికే సాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నట్లు పేర్కొంటున్నారు. మండలంలో దాదాపు పదివేల ఎకరాల్లో సాగు చేసిన వరి పొట్ట దశలో.. వందలాది ఎకరాలు, వరి పొలాలు నీరందక ఎండిపోతున్న పరిస్థితి అన్నదాతల్లో కలవరపెడుతోంది. పదివేల ఎకరాల్లో సాగు చేసిన పొలా లకు చుక్క నీరందక ఎండిపోయేస్థితికి చేరు కున్నాయని, వరినాట్లు వేసిన పొలాల్లో నీరు లేక పంట పొ లాలు నెర్రెలు బారుతునాయని, ఇదే విధంగా ఇంకొవారం రోజులు ఇలాగే ఉంటే పంట పెట్టుబడి అంతా చేజారి పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ముందున్న రోజుల్లో పరిస్థితిని అధిగమించి ఇక్కడ ప్రాంతంలో నదికి అడ్డు కట్టుగా చెక్ డ్యాములు, నీటి నిల్వ కోసం చిన్నపాటి ప్రాజె క్టుల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారిం చాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



ఆలయ భూములను కాపాడుతాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ : ఆలయ భూములను కాపాడుతాం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దంపతులు కుటుంబ సమేతంగా శనివారం రాత్రి స్వామివారికి ఆకుల పూజ , రథోత్సవ కార్యక్రమం నిర్వహి ంచారు. ఆలయ అర్చకులు ప్రాణేశాచారి వారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం దేవాలయంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రతినిధులు భక్తులతో ముచ్చటించారు. నారాయణపేట జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు మొదటి బ్రహ్మోత్సవాలు అయినందున దేవాలయ మునకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రతినిధులు, భక్తులు స్థానిక శాసన సభ్యులను కోరారు. స్థానిక మక్తల్ బస్టాండ్ ముందు భాగంలో బస్సుల రాక కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు కూర్చోవడానికి ఎటువంటి వసతి లేక ఇబ్బంది పడుతున్నారని విషయమై వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పడమటి ఆంజనేయస్వామి దేవాలయ భూములు మక్తల్ పట్టణంతోపాటు, వివిధ గ్రామాలలో ఉన్న దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపా డుతానని అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా కూర్చోవడానికి తగిన షెడ్డు నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. తమ ఇలవేల్పు అయినా పడమటి ఆంజనేయ స్వామి ఆశీస్సులతో స్థానిక సమస్యలు, పట్టణ , నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్, బజ రంగ్ దళ్, ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దంపతులను, వారి మాతృమూర్తి వాకిటి రాములమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రాణేశాచారి, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వీ.భీమ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ రావు,భజరంగ దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, కుస్సి నాగేందర్, అంజన్ ప్రసాద్, జుట్ల హనుమంతు, మోనేషా చారి, బీ. రవీందర్,నీలి శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి, పొర్ల వెంకటేష్, బిలకంటి జగదీష్, బాబురావు, వెంకట్ రాములు, బిలకంటి శ్రీనివాసులు, కుర్వ సాబెన్న, విశ్వనాథ చారి, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



మక్తల్ : పట్టణంలోని బండ తిరుమలయ్య స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఎడ్లబండ్ల గిరక పోటీల విజేతలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా ధరూర్ మండల వాసి రాముకు అరతులం బంగారంను దాత ఎమ్మెల్యే అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన అనుగొండకు చెందిన రాములుగౌడ్‌కు మూడు మాసాల బంగారం దాత బాలక్రిష్ణారెడ్డి, మూడో స్థానంలో నిలిచిన వడ్వాట్ రామాంజనేయులుకు 15 తులాల వెండిని దాతలు గీతా సంఘం మఖ్తల్, నాలుగో స్థానంలో నిలిచిన చందాపూర్ వాసి లక్ష్మణ్ కు పది తులాల వెండిని దాత డాక్టర్ శ్రీరామ్ అందించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు ఆర్థిక సాయం అందించిన నిజాం పాషా, కోళ్ళ వెంకటేష్, కావలి శ్రీహరిలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల వెంకటేష్, కట్టా సురేశ్ గుప్తా, చంద్రకాంత్‌గౌడ్, గుంతలి శివ కుమార్, మల్లేశ్ గౌడ్, కావలి తాయప్ప, నర్సిములుగౌడ్, కర్ని శ్రీను, కావలి రాజేందర్, శంకర్, రాము, శివ క్రిష్ణ, ఆనంద్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల దేవుళ్లు గ్రామీణ వైద్యులు

- వైద్య నిపుణురాలు గీత,
  ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్



నారాయణపేటటౌన్ : పల్లె ప్రజలకు ఏ వ్యాధి వచ్చిన గుర్తించి మెరుగైన సేవలు అందించే గ్రామీణ వైద్యులు పేదల దేవుళ్లుగా ప్రముఖ వైద్య నిపుణురాలు గీత,ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్ అభిప్రా యపడ్డారు. జిల్లా , గ్రామీణ సేవకుల సంఘం 300 మంది ఆర్ఎంపీ, పీఎంపీలకు గీత హాస్పిటల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సమీపంలోని సత్యనా రాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైద్యులు మాట్లాడుతూ ఎలాంటి వ్యాధి ఉన్న మన జిల్లా కేంద్రంలోనే మెరుగైన చికిత్స అందించే సంబంధిత ప్రఖ్యాతి వైద్య నిపుణులు గీత ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మూత్రపిండాల వ్యాధి నిపుణులు వివేక నందు, కంటి న్యూరాలజిస్ట్ వెంకటకృష్ణ, రాఘవేంద్ర గౌడ్, నర్సింగరావు, జమీర్ భాష, వెంకట్రాములు, కాసిం, చింతలయ్య, సత్యకుమార్ హుస్సేన్ పాషా శ్రీనివాస్ మనోహర్ లాల్గా, మహిళా సభ్యురాలు నాగమణి , ఆర్ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



క్రిష్ణా : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టరలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. కృష్ణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. క్రిష్ణా మండలంలోని గుడేబల్లూరు గ్రామానికి చెందిన శివరాజ్, తిప్పయ్య, వెంకటయ్య గ్రామ శివారులోని కృష్ణ నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను అదే గ్రామానికి తరలిస్తున్న సమయంలో టాస్కోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌కు ఇసుక ట్రాక్టర్లను తరలించి ట్రాక్టర్, యజమానులపై కేసు నమోదు చేసుకొని టాక్టర్లను సీజ్ చేసినట్లు కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పార్లమెంట్‌లో తన వాణిని వినిపిస్తా

- మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి
  చల్లా వంశీచంద్‌రెడ్డి



మక్తల్ : మహబూబ్‌నగర్ ఎంపీగా తనను గెలిపిస్తే పార్లమెంటులో తన వాణిని వినిపిస్తానని మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమా వేశంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చాల్లా వంశీ చంద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రాత్రింబవళ్ల తేడా లేకుండా ఎలా కష్ట పడ్డారో వచ్చే ఎన్నికల్లో సైతం ప్రతి ఒక్కరూ కష పడి అధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని కోరారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీ చంద్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించినందుకు అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంటులో తన వాణిని వినిపిస్తానని, నియోజక వర్గ అన్ని మండల్లాలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వంశీచంద్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలి

- తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్



మక్తల్ : ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మక్తల్ మండల కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి తపస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు మల్లికార్జున. ప్రత్యేకంగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు పదోన్నతులు పొందకుండానే ఉద్యోగ విరమణ చేస్తు న్నారని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, 317 జీవో బాధితులను స్థానిక జిల్లాకు పంపాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా ఉన్న సీపీ ఎస్ విధానాన్ని రద్దు పరచాలని, ఉపాధ్యాయ బది లీలు చేపట్టాలన్నారు. ఇటు తీర్మాన పత్రాలు ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డికి, తపస్ రాష్ట్ర శాఖకు నివేదిస్తామని జిల్లా అధ్యక్షుడు షేరి కృష్ణారెడ్డి తెలిపారు. సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా వివిధ విభాగాలలో సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులు నీరజ,పద్మ,సాయిభవాని,లక్ష్మి , అనితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు సీతారాములు, జిల్లా సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు సురేష్,వెంకట్ రెడ్డి, చంద్రకాంత్, తిరుపతయ్య, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, భీంరెడ్డి,రాకేష్,విశ్వనాథ్ రెడ్డి, రవికుమార్,శ్రీనివాస్, అంజిలయ్య, మల్లేష్ సురేష్ వెంకటేష్,రామ్మోహన్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రీబాయి పూలే

- మల్లన్ కోటి శంకర్



నర్వ : భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ప్రముఖ సంఘసంస్కర్తగా అణగారిన జాతుల అభ్యున్నతికై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం రాయి కోడు గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ అన్నారు. నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామంలో సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణ కమిటీఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సావిత్రీ బాయి పూలే జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం ఎన్నో పాఠశాలలను తెరిచి మహిళలకు చదువు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలని పేర్కొన్నారు. అలాంటి మహనీయురాలి అడుగు జాడలలో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏం నారాయణరెడ్డి, మన్సూర్ పాషా, పి రవికుమార్, జి అంజి, సావిత్రిబాయి పూలే నిర్మాణ ఎం గోపాల్,కే అశోక్, కే అనిల్ కుమార్, రాము వార్డు సభ్యులు , సావిత్రిబాయి పూలే నిర్మాణ కమిటీ సభ్యులు ,అంబేద్కర్ యువజన సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు : సీఐ

మక్తల్ : శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు నిర్వహిస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆదివారం మక్తల్‌టౌన్‌లో మంతన్‌గోడు గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండాఅన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామన్నారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై2 ఆచారి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాతంత్ర విప్లవం రావాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు



ఊట్కూర్ : దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవం రావాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు అన్నారు. భారత విప్లవ ఉద్యమ నేత అమరుడైన రాయల సు భాష్ చంద్రబోస్ (రవన్న) ఎనిమిదో వర్ధంతి సందర్భంగా ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలోని శ్రామిక భవన్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి రామాం జనేయులు అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఏ సలీమ్ , పార్టీ జిల్లా నాయకులు ఎస్ .కిరణ్ డివిజన్ నాయకులు చేన్నప్ప, పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు మాట్లాడుతూ పీడిత, తాడిత గిరిజన ఆది వాసి జీవితాల్లో మార్పు రావాలని, ఇందుకు ప్రజా పోరాటాలు కొనసా గించాలని అన్నారు. ఉద్యమ సాయుధ నేతగా 48 సంవత్సరాల అజ్ఞాత జీవి తంలో ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయుడు రాయల సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. రాయల సుభాష్ చంద్రబోస్ ఆశలను కొనసా గిస్తా మన్నారు. దేశంలో ఎమర్జెన్సీ నిర్బంధాన్ని ఎదిరించారన్నారు. కమ్యూనిస్టు విప్ల కారులలో అతివాద, మిత వాద రాజకీయ విధానాలను ఎదిరించా ర న్నారు. దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోరాటాలు నిర్మాణం చేయాలని నిర్దేశించుకోన్న విధంగానే ఆచరించారన్నారు. ప్రజాతంత్ర విప్లవమే మార్గం అన్నారు . ఆ వెలుగులో ఆవిర్భవించింది మాస్ లైన్ పార్టీ అన్నారు. దేశంలో మతతత్వ ఫాసిస్టు కార్పొరేట్ కంపెనీల పెట్టుబడిదారుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్య పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జీ. కృష్ణయ్య, వై రాజు , రైతు సంఘం నాయకులు పీ. నరసింహులు, లోటి గోవిందు, జీ. రవి , ఆశప్ప , డీ. చెన్నప్ప, కార్మిక సంఘం మండల నాయకులు సుశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై. నరసింహ, మహదేవ్, కృష్ణ, నాయకులు , కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీ హెల్పర్‌కు నివాళి

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని పేరపళ్ల గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రం హెల్పర్ అమృతమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, యూనియన్ నాయకులు ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లా డుతూ ప్రభుత్వం ఆమె అంత్యక్రి యల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల అందించాలని కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన అమృతమ్మ గత 30 సంవత్స రాల నుంచి ఐసీడీఎస్ నుంచి సేవలందించిందని, ఆమె కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు శారదమ్మ ,సత్యమ్మ ,భాగ్యలక్ష్మి , హెల్పర్లు అనంతమ్మ , సుజాత , లక్ష్మి తదితరులు ఉన్నారు.



పాదయాత్ర ప్రారంభం



గట్టు : నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని బిజినపల్లి మండలం, వట్టెం గ్రామంలో డాక్టర్ సంపత్ కుమార్ పాదయాత్ర ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు హాజరై డాక్టర్ సంపత్ కుమార్‌ని కలిసి, పూలమాల శాలువాతో ఘనంగా సత్క రించి, పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ కార్య కర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ -గట్టు



మండలంలోని మాచర్లలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని చింతల కుంట గ్రామానికి చెందిన పురేందర్‌రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో దేవాల యం లోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. మధ్యాహ్నం 2గంటలకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



- 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి
- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్
- పీఆర్టీయూ తెలంగాణ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారీ రాజీ రెడ్డి

నవతెలంగాణ-మంచాల

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని 317 జోవో బాధితులకు న్యాయం చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్, పీఆర్టీయూ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారీ రాజీ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో పూజారి రమేష్, సత్తారీ రాజీ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీపీఎస్ విధానం రద్దు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, 4 డీఏల ప్రకటన, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ (లేక్ వ్యూ అపార్ట్‌మెంట్) వాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం ప్రకాష్ నగర్ కొత్త కుంటా చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవరెడ్డి, మనెపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, హరి, సుబ్రహ్మణ్యం, పూర్ణ చందర్, భారత్, కృష్ణ, పవన్, సూర్యతేజ, మల్లికార్జున్, శ్రీనివాస్ రావు, మస్తాన్, అనిత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కాకునూరులో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



- ముఖ్యఅతిథులుగా కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి, కొత్తపేట పీఏసీఎస్ చైర్మన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్ హాజరు
- కల్యాణోత్సవంలో పాల్గొన్న 11 జంటలు

నవతెలంగాణ-కేశంపేట

మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు.11 జంటలు కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కల్యాణం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కేశంపేట జడ్పీ టీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి, కొత్తపేట పీఏసీఎస్ చైర్మెన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు గ్రామానికి చెందిన తాళ్ల భాగ్యలక్ష్మి శ్రీధర్ గౌడ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్ల నర్సింలు గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ తైద పర్వతాలు, రాములు, నర్సింలు, మల్లేష్, రిటైర్డ్ ఇంజనీర్ శ్రీరాములు, వీరేశం, కరుణాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, రాములు, శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీశైలం,రమేష్ గౌడ్,శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, రాజేందర్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు భక్తులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



జోగులాంబ గద్వాలలో..

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రం లోనీ ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి సమాజంలో పెత్తం దారులు మహిళలకు చదువును దూరం చేసిన సమయంలో, సావిత్రీ బాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే దగ్గర చదువు నేర్చుకొని మహిళలకు విద్యాబోధన అందించిన నిజమైన చదువుల తల్లి, మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని అన్నారు.సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలే అని అన్నారు. ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అన్నారు.మహిళలు సావిత్రీ బాయిపూలే ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, పార్వతమ్మ, ఉషారాణి, కవిత, చాముండి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న , ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ మాట్లాడుతూ నాటి సమాజంలో పెత్తందారులు మహిళలకు చదువును దూరం చేసిన సమయంలో సావిత్రీ బాయిపూలే తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే వద్ద చదువు నేర్చుకొని మహిళలకు విద్యాబోధన అందించిన చదువుల తల్లి, మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని అన్నారు. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిందని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థ కార్యకర్త ఎంజీ. నర్సింహులు మాట్లాడుతూ ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీ బాయి పూలే అని అన్నారు. నేటి మహిళలు సావిత్రి బాయిపూలే ధైర్యాన్ని, ఆమె ఆశయాలను ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.నర్మద ఐద్వా జిల్లా కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ గట్టు మండల సీనియర్ నాయకులు గట్టు గోపాల్, వై.యోహాను, బుడ్డన్న, సల్కపురం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు మండలం బల్గేరాలో ..

మండలంలోని బల్గెరా గ్రామంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ శ్యామల హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే తన జీవితం అణగారిన వర్గాల కోసం తన జీవితమంతా ధారపోశారని, స్త్రీల అభివృద్ధికి ఈ దేశంలో మొట్ట మొదటిసారిగా స్కూలు స్థాపించి విద్యనందించి సమాజంలో సగర్వంగా తిరిగేటట్టు చేసినట్టు పేర్కొన్నారు. పూలే దంపతులు ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయాలు, ఆచారాల పేరిట మహిళలు, శూద్రులకు, అతి శూద్రులకు విద్యను నిరాకరించిన బ్రాహ్మనిజం కనీసం చదువుకోవాలనే కోరిక కూడా కలుగనీయకుండా చేసిందని అన్నారు. విద్య బ్రాహ్మణ సొత్తు, ఇంకెవరికి ఆ అర్హత లేదనే ముద్ర పేరుకుపోయిందని తెలిపారు. ఆ పరిస్థితుల్లో కూడా పూలే దంపతులు స్త్రీలకు విద్యను నేర్పించి సమాజంలో గౌరవంగా బతికేటట్టు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసుగోపాల్, మాజీ సర్పంచ్ సామెల్, బీఎస్పీ గద్వాల ఇన్‌చార్జీ యేసు రాజు , వార్డ్ మెంబర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం స్వేరోస్ ఆధ్వర్యంలో భారత దేశపు మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర సతారా జిల్లాలోని నయాగ్రావ్ ప్రాంతంలో జన్మించిందని, స్త్రీల విద్య వ్యాప్తి కోసం ఆమె ఎనలేని కృషి చేసిందని అన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, తన జీవితమంత అణగారిన వర్గాల కోసం అంకితం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.రమేష్ , సునీల్, మద్దిలేటి, ప్రసాద్, ఆదాము, ఏలీయా దావీదు, వలి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


గట్టులో..


అలంపూర్ లో..

ప్రజలు ఆరోగ్యంగా ఉండటంలో డాక్టర్ల పాత్ర కీలకం

- గచ్చిబౌలి డివిజ న్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి
- జెనెసిస్ ఫెర్టిలిటీ అండ్ లాప్రోస్కోపీ మల్టీ సూపర్ స్పె షాలిటీ హాస్పటల్ ప్రారంభం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సమాజం, ప్రజలు ఆరోగ్యంగా ఉండడంలో డాక్టర్ల పాత్ర ఎంతో కీలకమని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన జెనెసిస్ ఫెర్టిలిటీ అండ్ లాపరోస్కోపీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఆదివారం గచ్చి బౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం ప్రజలు ఆరోగ్యంగా ఉండడంలో డాక్ట ర్ల పాత్ర ఎంతో కీలకమని, సేవా దృక్పథంతో పనిచేస్తూ హాస్పి టల్ యాజమాన్యం మంచి పేరును తెచ్చుకోవాలను సూచించారు. మారుతున్న యాంత్రిక జీవితం లో మానసిక సమస్యలు, వివిధ రకలైన ఆరోగ్య సమస్య లతో ప్రజలు భాధపడుతున్నారని, మనం తీసుకొనే ఆహార పదర్థాలు ఆరోగ్యంపై ప్రభావం చూపెడుతున్నా యని అన్నారు. సమాజంలో వస్తున్న మార్పుల వల్ల ఫర్టిలైటి, ల్యాప్రోస్కోపీ సమస్యలు పెరుగుతున్నాయని, వాటికున్న డిమాండ్‌ను బట్టి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రకరకాల జబ్బులు రాకుండా ఉండాలంటే వైద్యు లు చూపిన విధంగా నడుచుకోవాలని కోరారు. కార్య క్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివసింగ్, సీని యర్ నాయకులు ములగిరి శ్రీనివాస్, ప్రభాకర్, శేకర్, మన్నే రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని ప్రతి పేదవాడికీ 60 గజాల స్థలం ఇవ్వాలి

నవతెలంగాణ-మియాపూర్

ఇల్లు లేని ప్రతి పేదవానికీ 60 గజాల స్థలం ఇవ్వా లని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. మాదాపూర్ డివిజన్ ఇజ్జత్‌నగర్‌శాఖ సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడిచినా పేదవానికి ఉండానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పేదవాని కష్టాలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీ రాబోయే కాలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ భూమి అన్యకాంతం కాకుండా భూ పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి మాట్లాడుతూ..శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవు తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు. భూ కబ్జాదా రులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ భూములు అన్యకాంతం అవుతే అటువైపు కన్నెత్తి కూడా చూస్తలేరని అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో డీహెచ్పీఎస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే వెంకటస్వామి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే.చందు యాదవ్, నాయకులు. ఎస్. కొండలయ్య, జె.శ్రీనివాస్ ప్రజానాట్యమండలి. సుధాకర్, రామస్వామి గోపి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇజ్జత్‌నగర్‌శాఖ నూతన కమిటీని రామకృష్ణ ప్రకటించా రు. కార్యదర్శిగా ఏం.వెంకటేష్. సహాయ కార్యదర్శులుగా కే.సుధాకర్. దేవేందర్‌లను ప్రకటించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- కాంగ్రెస్ ఇన్‌చార్జ్ భీమ్ భరత్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ భీమ్ భరత్ తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో ఆదివారం రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ..గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ మని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో 6 గ్యారంటీలు అమలు తప్పకుండా జరిగి తీరుతుం దని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకుందామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరిగి తీరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రె స్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్ మరియా. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంతి రెడ్డి, రాజు, డేవిడ్ రా జు, ప్రశాంత్, విట్టల్, లక్ష్మణ్, జాకీర్, జాంగిర్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

- శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-తాండూరు

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని తాం డూరు ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. తాండూరు పట్టణంలోని పాతకుంట ఆదర్శనగర్‌లో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం అమా వాస్యను పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15 నెలలుగా ప్రతీ అమావాస్యను పుర స్కరించుకొని అమ్మవారి ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న అల్లంపల్లి ప్రకాష్ కుజల నర్సింలు కుటుంబ సభ్యులను విఠల్ నాయక్ ఈ సందర్భంగా అభినందించారు. శ్రీ కట్ట మైసమ్మ అమ్మ వారు మహిమగల దేవత అని అన్నారు. వారిపై అమ్మవా రి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. శ్రీ కట్ట మైస మ్మ భక్తులు కోరుకున్న కోరికలను తీర్చే మహా గొప్ప మహిమగల దేవతా అని, తాండూరు ప్రజలపై అమ్మవా రి ఆశీర్వాదం ఉండాలని అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శోభారాణి అల్లంపల్లి ప్రకాష్ కుజల నర్సింలు హెూటల్ నాగమ్మ న్యాయవాది దిలీప్ సింగ్ ఠాకూర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దోపోత్సవం





నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం కన్నుల పండుగగా సాగింది. మహాశివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం ఘనంగా నిర్వహించారు. దోపోత్సవాన్ని దేవాలయ ప్రాంగణం నుంచి స్వామివారి పుష్కరిణి వరకు ఊరేగింపు కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా అలివేలు మంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకువచ్చారు. అనంతరం చెంచు వారు ఆటపాటల మధ్య స్వామివారి ఆభరణాలను దోచుకోవడం జరిగింది. దోపోత్సవం తిలకించేందుకుగాను జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ పామెన భీంభరత్ దోపోత్సవం తిలకించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. దోపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి నేతృత్వంలో ఎస్సైలు వీరబ్రహ్మం, ప్రదీప్ సిబ్బం దితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, దేవస్థానం ఈఓ నరేందర్, పూజారులు శ్రీపాద పంతులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులున్నారు.



ఘనంగా కొనసాగుతున్న మల్లన్న స్వామి ఉత్సవాలు

నవతెలంగాణ-షాబాద్

మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడ గ్రామంలో ఎడ్లతో బండలాగుడు పోటీలు ఆదివారం ప్రారంభించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని రెండు రోజులుగా మల్లన్న స్వామి ఉత్సవాలు, మహాశివరాత్రిని పురస్కరించుకొని రెండు రోజులుగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి రూ.60 వేల నగదుతో పాటు బహుమతులను అందజేశారు. గ్రామస్తులు లవకుశ వీది నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగం, సతీష్చారి, భాస్కర్చారి, రాజుగౌడ్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. సాయి రెడ్డిగూడలో మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు చేసిని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనంతరం బండలాగుడు పోటీల్లో పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం హైతాబాద్, నాందార్, ఖాన్పెట్, లింగారెడ్డి గూడ, సాయిరెడ్డిగూడ, పెద్దవేడు గ్రామాలకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచం మొత్తం భారత్ వైపు చేస్తుందని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల్లో చేరిందన్నారు. సర్వేలన్నీ మళ్లీ మోదీ సర్కారే వస్తుందని తెలిపాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, మండలాధ్యక్షుడు కిరణ్, నాయకులు రాము, మహేందర్, కృష్ణాచారి, రాజీవ్, రాజేందర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, రవిగౌడ్, జనార్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి. నారాయణ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.